శ్రీరస్తు.

భిషగ్వరాంజనము.

ఇదివరలో మనవారలు కొందరు చింతామణి చికిత్సాసారము మొద సంస్కృతవైద్యగ్రంధములు టీకతోగూడ ముద్రింపించి ప్రచురించియుం[illegible]. నేనును కేవలము తేటతెల్లమగు తెలుగుమాటలుగల చికిత్సాదర్పణము చికిత్సామణి చికిత్సాబోధినిలోనగు వైద్యగ్రంధములు రచియించి ప్రచురించితి. కానికొందరు వైద్యులును మరియితరులును గూడ తెలుగు పద్యములతోనుండు గ్రంథములుజదువుట కాసక్తిగలిగియున్నటుల నాకు దెలుపుటచే యిపుడీగ్రంథమును ప్రచురించితిని.

వైద్యవృత్తియందుండు వారికిభాషా వైదగ్ధ్యమంతగా నలవడమిని వారియిష్టప్రకారము వ్రాయుటచే వ్రాతప్రతులలో మితిలేనితప్పులు గనుపడుచువచ్చినవి. శుద్ధప్రతి యెచటనైనను దొరకునేమోయనియనేక ప్రయత్నములు జేసినను నాకలవడమిని ప్రకృతము దొరకిన ప్రతినే సాధ్యమయినంతవట్టుసవరించి యచ్చొత్తించితి. అయినను లక్షణ వ్యాకరణ సంబంధమగు తప్పులుకొన్నిచోట్లగన్పట్ట వచ్చును. కాబట్టియిందుకు మనీషులు మన్నించిశుద్ధమగుదానిం బంపినచో విధేయుడనైయుండి యీసారిమరల రెండవకూర్పు ముద్రింపించి కృతజ్ఞుడనై వారికిపదిప్రతులు వెలచేకొనక యంపెద.

ఈగ్రంథము సామాన్యముగ తెలుగుమాటలతో గూడి యుండుటచే ప్రతిపదార్థముగటీక వ్రాయుట యనావశ్యకమని టీక వ్రాయలేదు అయినను కఠినశబ్దములకుమాత్రము నీగ్రంథముతుదను అర్థము వ్రాసితిని.

ది ౧ మేయి ౧౮౯౮ సం॥
తుని, గోదావరిజిల్లా.

బి - గురులింగదేవర.

శ్రీ.

భిషగ్వ్రాంజనము.

అష్టస్థానపరీక్ష.

1. నాడీనిదానము.

మారుతపైత్యముల్ ద్వితయమానిత నాడియుమీఁదివ్రేలున | జేరిచరిం
చుమధ్యగతిజెందిననాడికఫంబునయ్యెడన్ | మీఁరియు దాఁటియున్నదువపేలగు
నాడియునబ్బురంబునం | గోరికనీపరీక్షదగుకూరిమితోఁడననెన్నదీధరా||

వాతనాడీనిదానము.

క|| వాతముడోలికగతులను | ధాతువులావుకమువలెను దగఫణియును
వలెన్ | తేఁతజలూకమ్ముపలెన్ | భాతిగఁజరియించునని యెభావజహారీ||

పైత్యనాడీలక్షణము.

క|| పైత్యసముద్భవధాతువు | నిత్యముచపలంబుగాను నేర్పుగగమనం
బత్యతిహంసద్గతులను | సత్యముపికగతులనని యెసర్వజ్ఞనిధీ||

శ్లేష్మనాడీనిదానము.

క|| అరయఁగకఫగతిధాతువు | వరచటకద్గతులవలెను వాసిగనుండున్ |
కరివరగమనముతోమరి | చరణాయుధగతియునని యెచంద్రకిరీటీ||

వాతపైత్యనాడీలక్షణము.

క|| పైత్యయుతవాతధాతువు | నిత్యములావుకము గతులనివసించి
సదా | సత్యముగనెమలిడకల | నత్యంతము ధాతువుండునని యెగిరీశా||

వాతశ్లేష్మనాడీలక్షణము.

క|| వాతయుతకఫముధాతువు | శీఘ్రమ్ముగహంసవలెను బెరుగుచునదు

చున్। ఖ్యాతిగఁ కుక్కుటగతులను। ధాతువుచరియించుననియె తాఁ శేఖరా॥

శ్లేష్మపైత్యనాడీలక్షణము.

క॥ ఆకలితోనున్న ఫణివలె। భీకరముగ నడచుబిదప। భేకముగతులన్ ఢీకొని పైత్యశ్లేష్మం। బేకంబై నడచుననియెఱింగుము నిభాంగా॥

సన్నిపాతనాడీలక్షణము.

ఉ॥ కట్టెలమోపుమధ్యమునగా నిలుచున్న హిమంబుమాటికి-యరున్। దట్టముగా జరించునతిదారుణమందముచంచలత్వమున్। కుట్టినసూక్ష్మరూపములఘోరగతిన్ జరియించుధాతువున్। బెట్టిదసన్నిపాతగతి వేమరు-దెల్పును మాసనోహరా॥

2. స్పర్శలక్షణము.

చ॥ స్పృశనయు వాతరోగములస్వల్పపు వేడియు పైత్యరోగికిన్। గురుతుగనెప్పుడున్ పిదపగూఢముగాఁ జలువొందియుండుటల్। సరవిన శ్లేష్మరోగికిని పాణికిశీతలమయ్యు ద్వంద్వమున్। మరుచిరపెక్కుభంగులను మాటికిగాంగను సంతసిశ్వరా॥

3 రూపలక్షణము.

ఉ॥ రూపమువాతరోగికిని రూక్షిగనల్లనివర్ణమౌటయున్। యేపుగ పైత్యరోగితను వెప్పుడు రక్తహరిద్రవర్ణము। లొప్పుగ తెల్లనౌకఫముపూర్ణనివర్ణముసన్నిపాతము। ద్దీపితద్వంద్వరోగి మెఱుతేజము మిశ్రమనెన్ మహోశ్వరా॥

4. శబ్దలక్షణము.

ఉ॥ మాటలు వాతరోగికిని మానుగశాంతసమస్వభావణల్। ధాటిగ పైత్యరోగికిని దారుణశబ్దవిలంబనంబగున్। మాటిగనామరోగికిని సొంపుగ స్వల్పముపీలమాటలున్। తేటగమిశ్రరోగికిని తెలిక మాటలనెన్ సతీశ్వరా॥

5. నేత్రపరీక్ష.

సీ॥ నేత్రపరీక్షను నేర్పుగా జెప్పెద శాస్త్రసమ్మతముగ జనులకెల్ల।
నయనముల్ నల్లనౌనవి నీళ్లు గారుట ఖ్యాతిగా శూలయు వాతగదకు। రక్తవర్ణ
ములోడరాణించు పచ్చనై పైత్యరోగికి కండ్లుంబరగుచుండు। పాండువర్ణము
గను నిండుగా నేత్రముల్ శ్లేష్మరోగికినుండు జడితముగను। పీతలోహితవర్ణ
ముల్ చేతసన్ని। పాత నేత్రములుండును బాగుగాను। కామిలంబుకు నతిపచ్చ
గల్గు నేత్ర। ములనుచు దెల్పె ధన్వంత్రి మూలపురుష॥

6. పురీషలక్షణము.

ఉ॥ మారుతరోగికిన్ మలము మానుగ నల్లనయౌటయున్ సదా। భూ
రిహారిద్రరక్తముల బోల్పుగ పైత్యరుజంబువానికిన్। మీరగ పాండువర్ణము
లమీరి కఫజ్వరమున్నవానికిన్। యారయ ద్వంద్వరోగులకు నంచితమిశ్రము చం
ద్రశేఖరా॥

7. మూత్రలక్షణము.

ఉ॥ మూత్రపరీక్ష వాతముకు ముందుగ శ్యామలవర్ణమౌటయు
ధాత్రిని పైత్యరోగికిని। దారుణలోహితవర్ణమెంతయున్। చిత్రముగా కఫ
బునకు శ్వేతముగాన గు ద్వంద్వరోగికిన్। సూత్రముగాను మిశ్రమయి సూటిగ
నుండును రాజశేఖరా॥

మూత్రము పరీక్షించుక్రమము.

ఉ॥ అరయ రోగి మూత్రమును నంచిత రాత్రి త్రియామమందునన్।
గూరిచి కాంశ్య పాత్రనిడి కోరికచే తపనాంశు మందునం। గూరిమి తోడనుం
చియట కూర్మిదలిర్పము పూర్త మూత్రమున్। భూరితృణంబు చేత యిల పూరను
బిందువ వేసి చూచ విస్తారము గల్గు రోగముల సారము దోచును నెంగిరీశ్వరా॥

సాధ్యమూత్రలక్షణము.

చ॥ సురుచిరభద్రపీఠము సుశోభితముద్దము శంఖముందగన్। వరకమ

అష్టస్థానపరీక్ష.

లంబుశక్రకుసుమ వాసిగ బామర చంద్రవిబాలున్ । ఘటితముగాను మూత్రయు
తపాత్రను తైలము దృశ్యమైనచో నరవుగ సాధ్యరోగమని నెమ్మిని దెల్పిరినీల
కంధరా॥

అసాధ్యమూత్రలక్షణము.

ఉ॥ సర్పమునకృపోతువీథను చారుబిడాలలు లాయఖడ్గముల్ । ద
ర్పితవ్యాఘ్రచర్మమున్ను దారుణబాణమనుష్యరూపులుం । దీర్ఘగరోగమూ
త్రమున దీప్తినబిందువదృశ్యమైనచో । గర్భమసాధ్యమంచుమది దానిదలంతురు
వైద్యులీశ్వరా॥

8 జిహ్వాలక్షణము.

ఉ॥ మారుతరోగిజిహ్వయును మానుగశ్యామలకాంతి శైత్యమున్।
భూరిహరిద్రరక్తముల బొల్చుకఫంబున శ్వేతవర్ణముల్ । సారెకుద్వంద్వ
రోగమున సంకరరూపము సన్నిపాతజిహ్వ । రయుక్కృష్ణకంటకసమంచిత
రూపము పార్వతీప్రియా॥

అష్టస్థానపరీక్షసమాప్తము.

భిషగ్వరాంజనము.

జ్వర ప్రకరణము.

అజీర్ణలక్షణము.

ఉ॥ ధూమమునన్ స్వభావమయిదోర్చల గంధముగున్ విధూమతన్। భీమత రామ్లగంధమున పేర్మిని వెల్వడి యందునంగముల్। వేమరుపీడ జేయ నతి వేగమునన్రస శేషజీర్ణము। ద్దామముగాను మూర్ఛ్నమున దారుణశూల జనించునీశ్వరా॥

జ్వరలక్షణము.

క॥ జ్వరములు నేడువిధంబులు। వరుసగవాతంబు పైత్యభూతిగ శ్లేష్మం। బరయగభూతా జీర్ణము। ధరనభిఘాతాది ద్వంద్వజ్వరములునసఘా॥

వాతజ్వరలక్షణము.

ఉ॥ కన్నులుమూయుటల్ ఘనసుకాయముకంపమునుల్ శిరోవ్యధం। బున్నతమాపవింతలతియూష్ణము శ్వాసమతిభ్రమించుటల్। వన్నెగఛర్దియు న్మలవిబద్ధముగోళ్లశరీర నైల్యముల్। యిన్నిగుణాలు వాతజ్వరమెంతయునొ ప్పున నెన్నదీధరా॥

పైత్యజ్వరలక్షణము.

ఉ॥ తాపముగ్లానియుల్ తృషయుదారుణమూర్ఛజ్వరంబునన్సదా। లాపమునిద్రయుల్ క్షుధయులావగునక్షికరాంఘ్రులుల్ మహా। తాపము చేత స్రుక్కసతతంబుమనంబుభ్రమింగలంగుబో। నేపరుపైత్యజజ్వరమునీగతియుం చువచింతురీశ్వరా॥

శ్లేష్మజ్వరలక్షణము.

ఉ॥ హారమునందువాంతియును నంగముగోళ్లగు తెల్లనోటయున్। దారుణశ్వాస కాసలును తాపము కొంచెపుదాహమున్ శిరో। భారము

నూష్ణవస్తువుల వాంఛయుఁగల్గిన దాభిలాషమున్ । భూరిగుణాలి చేతకఫ
మూష్ణము రాజిలువంగ జాంతకా॥

ఘాతజ్వరలక్షణము.

ఉ॥ ఊరకె రోదనంబు తనుపూరి తకంపవ్యధా ప్రభాష్పముల్। సా
రెకుదంతముల్ జ్వలితసంతతమూష్ణము నిండి యుంచుటల్ । భూరిప్రలాప
ముల్ మరియుఁబొల్పుగ నాటలు పాటలున్ సదా । చేరి చెలంగు ఘాతజ్వరచి
హ్నల నెన్నహిరాడ్విభూషణా॥

అజీర్ణజ్వరలక్షణము.

ఉ॥ అంగము తీపు నన్నరుచి చిహ్నము సైసకనుండుటన్ సదా। నంగున
జీర్ణముండు నతిలావగు నూష్ణము స్వల్పకాసతో । నంగుగ శోషనొంది శిరసం
బున శూలజనించు ఛర్దియుం । పొందగ జేసి జీర్ణజ్వర ఘాతము రాజిలువంగ
జాంతకా॥

అభిఘాతజ్వరలక్షణము.

చ॥ జ్వరమతిసూక్ష్మమైదనరి శల్యగతంబుననుండి దేహము స్ఫురత
ముపీడ జేయు నతినీరసమెప్పుడుగల్గి దాహము। న్విరివిగ కాసనాసుచిలివేమరుజే
యుచు గ్రూరబుద్ధిచే। ధరనభిఘాత నామమున దారుణమై గనుపట్టునీశ్వరా॥

వాతపైత్యజ్వరలక్షణము.

చ॥ వదనము తీపియుఁ మరియు వారికఁబాయుట వాగ్విశేషముఁ।
ముదముగ మానసంబు నతిమూర్ఛ నకటిస్థలిసంధులున్ వ్యధల్ । వదలక కాస
యుఁ కఫము వాంతి జడత్వముఁ లంకురించియుం । కుదురుగ వాత పైత్యజము
ఘోరగతిం జరియించు నీశ్వరా॥

వాతశ్లేష్మజ్వరలక్షణము.

ఉ॥ శీతము కాసఛర్దియరుచిత్వజడత్వవిదాహముఁ సదా । వాత
యుతాంగపీడయు నవారిత హిక్కలు మూర్ఛనూవెయున్। ఖ్యాతిగనిద్రలు

వునతిగాఢముగానెగనూర్పులీగతిక్ । వాతకఫజ్వరంబిటుల వర్తిలునంచువచించెశంకరా॥

శ్లేష్మపైత్యజ్వరలక్షణము.

చ॥ వదనముచేదుమోహమునవారితకాసయుక్షుత్స్వేదముక్।బొదలుతృషారుచిత్వములుబొందితనూజడిమంబునెప్పుడుక్ । వదలకనూష్ణముండునతివాంతి ప్రలాపముతోనుభాతిగా।నదియనుశ్లేష్మపైత్యజ్వరమెంతయునొప్పుచుమామనోహరా॥

సాధ్యజ్వరలక్షణము.

సీ॥ ఇందీవరముమాడ్కి-సుందరతరముగానేత్రముల్ విలసిల్లునెనరుగాను।చంద్రసన్నిభకాంతిసాంద్రముఖంబునుసమధాతువుగనాడిసంచరించు। కోకిలపలుకుతోనేకమైస్వరముంపుతుమ్ములుత్పన్నమౌనిమ్ముగాను । అన్న వాంఛయుగల్గివన్నెగామూర్ధంబుకెండుతాతి యుతమగు నిండుగాను । కర రేఖనఖములు వరరక్తపూర్ణమై పాదపాణిని వెచ్చబరగుచుండు। కర్ణములకింపుభాషణల్ గలిగియుండు । గంధయుతముగ నాఘ్రాణమొందియుండు॥ యీగుణంబులుసాధ్యముల్బాగుమీఱ। నను చుధన్వంత్రిబలెనునవనసిజారి.

అసాధ్యజ్వరలక్షణము.

సీ॥ జ్వరముతీక్ష్ణముగాను నిరతంబునిండియు నంగంబుశీతమైసాంగముగను। ముఖకాంతియునుసృక్కినఖపాదకరములురక్తంబులేక నవ్యక్తముగను । నాభిహృత్పాదాదినాసికస్వేదముల్ స్వరముహీనంబయ్యెవిరివిగాను। పాదపీడయుగల్గిభాతిగాశ్వాసయు నేత్రాంతములురక్తనెరవుదప్పి । దృష్టియుభగ్నమైనష్టరూపముచేతనీరుగారియుకండ్లుమేరదప్పు। నాడికుటిలంబుచపలమైనడుచుచుండు। పిదపమందంబుగానుండుకదలకుండు । నీగుణంబులసాధ్యముల్ రోగికుసు। హితవుగాచెప్పెధన్వంత్రియిందుమౌళీ॥

జ్వరప్రకరణము-సమాప్తము.

కషాయప్రకరణము.

వాతజ్వరకషాయము.

అలగగహంసపాదిచిరుయామిదద్రవేళ్లుకొలాకుపొన్నతె। కచ్చూరియు
నుదుంపరాష్ట్రిమునుగంధమువెల్లుల్లిశొంఠియుక్తమై। సలలితపాచమాఘున
కషాయమువాతజ్వరంబుద్రుంచును। జ్వలముగనంచుదెల్పెసురవైద్యుడుదక్షు
సుతామనోహరా॥

==2. పైత్త్యజ్వరకషాయము.==

మ॥ ధనియాలుంగకుచవేరుకాచుపెసరుల్ ద్రాక్షాఫలంబుల్ దగన్ ఘు
నపర్పాటకతిప్పతీగెయుబవంగాలోప్పకావ్యాధంబుద్రా। వినపైత్త్యజ్వరముల్ న
శించుసుఖియై పెంపొందునంమక్కదయా। తృతఘన్వంతరిదెల్పె కుంభజునితో
దాక్షాయణీవల్లభా॥

==3. శ్లేష్మజ్వరకషాయము.==

క॥ ములుగొరింటయుములువేం। పలిశొంఠియునడ్డసరము వాకుడు
ములగల్। వెలయుకషాయము శ్లేష్మ। జ్వరముల బరిమాన్పునిదె వరశై
లధరా॥

==4. అజీర్ణజ్వరకషాయము.==

గీ॥ త్రికటుకలువసతెల్లుప్పిత్రిఫలచిత్ర। మూలపిప్పలికట్టెయుముస్త
ఓమములకషాయంబజీర్ణములన్నిబాపు। నని యెధన్వంత్రి గౌరీశ యభ్రికేశ॥

==5. భూతజ్వరకషాయనిర్ణయము.==

క॥ ఉలివరియుశొంఠిపిల్లిడే। గలుముస్తలుచేతిపొల్లకటుకరోహిణి
యుగ్। బలుతిప్పతీగెకాధ్వం। బలరియుభూతజ్వరంబు లణచునునభవా॥

==6. వాతపైత్యజ్వరకషాయము==

గీ॥ కరకతేకరలిపిప్పలికట్టెతిప్పతీగ గచ్చుఱువేళ్లు ముస్తలెంతేనిహింస । పాదిక్వాథంబుచే వాతపైత్యజ్వరము । భగ్నమగుం నెధన్వంత్రి భావజారి॥

==7. అభిఘాతజ్వరకషాయము.==

గీ॥ మంచిములగ పాటమారేడుపల్లేరు । కరక తాడిత్రికటుకము లుచిత్ర । మూలమును కషాయమును యభిఘాతజ్వ । రంబుద్రుంచుననిరమే నంబికేశా॥

==8. వాతశ్లేష్మజ్వరకషాయము.==

క॥ ములకద్వయంబుత్రిఫలం । బులుదగుశొంఠియునుచిత్రమూలంబు సువా । విలసగుకషాయసేవను । బలువాతశ్లేష్మజ్వరముబాయునునభవా॥

==9. శ్లేష్మపైత్యజ్వరకషాయము.==

చ॥ పొలుపుగతిప్పతీగ పెడముత్తువపుల్లముపొన్నతుంగము । స్తలు కరకాయశొంఠియును తాడిఫలంబులునేలవేములున్ । చెలువుగనీకషాయ మునశ్లేష్మజపైత్యజ్వరంబులన్నియున్ । బలుమరుబాయునంచునురవైద్యుడు దెల్పెసతీమనోహరా॥

——10. విషమజ్వరకషాయము.——

మ॥ అరయన్ శొంఠియువేపయీనెలును చవ్యంబొప్పగాపాటనే రులుపగ్పాటకచిత్ర మూలమును వెల్లుల్లిన్ దగన్ చేతిపో । ట్లతోజేయుక షాయమున్గొనిన వేట్కంబీదనారోగ్యమై । పాలయించున్ విషమజ్వరం బులనటంచున్ దెల్పె సుర్వీధరా॥

——11. సర్వజ్వరకషాయము.——

క॥ ఇలనేలవేముచవ్యము । ములువెంపలి తిప్పతీగెపొలుపుగశొం

శిన్ । గలయకషాయముగొనినను । బలుసర్వజ్వరములణచుపంచముఖేశా॥

12. దోషజ్వరకషాయము.

ఉ॥ పులిమీరిచిత్రమూలమును నొప్పుగమూరెడు వెల్లయుప్పివా । విలయుకొలాకుపొన్నయును వేడుకశొంఠియుయాకుపొన్నలిం । పలరుకషాయమెంతయునుభక్తిని సేవయొనర్చనుగ్రమై । పలుమరుదోషజజ్వరము బాయునటంచువచించెశంకరా॥

13 పంచమూలకషాయము.

గీ॥ పెద్దగుమ్ముడు బిల్వపంపెనయుటెక్కి । లియును గలిగొట్టి పంచమూలికలునీక । షాయసేవను సర్వదోషజ్వరములు । బాయునని చెల్పెనన్నత్రిపరమపురుష॥

14 అష్టాదశమూలకషాయము.

సీ॥ కలిగొట్టిరేగటి ములకటెక్కలిమంచి ములకమారేడువావిలియును పెద్ద । గుమ్ముడుముయ్యాకు కొలాకుపొన్నలు ముత్తువపులగంబు ములగచక్క । చిత్రమూలంబును జిల్లేడు వెల్లను ఉలిమిరిమనుచాలయుప్పియుగము । పంపెనయునుగూడపరగ నష్టాడశమూల కషాయంబుముదముతోడ । నాకషాయంబు సేవింప నఖిలదోష । జ్వరములను సంహరించునంచాయగస్త్య । తోడదభవ్రత్రి చెప్పెసంతోషముగను । అంబికానాధపరమేశ యభ్రకేశ॥

15 అంతర్దాహకషాయము.

గీ॥ యష్టిమధుకము చంగల్వకోష్టుశొంఠి । చవ్యసహదేవికురువెల్లు జీలకర్ర । ధనియముల క్వాథమంతర దాహమణచు । ననుచువింధ్యారితోబలెరూఢనసిజారి॥

16 జ్వరాతిసారకషాయము.

చ॥ బలువగుశొంఠియును మామిడిచెక్కయు ముస్తచవ్యమిం । ప

లరగశొంఠియున్ గొడిశపాలును దాడిమపల్లవంబులున్ । వెలసినయీకషాయమును వేడుకపానమొనర్చినన్ ముదం । బలరజ్వరాతిసారమున బాపుననెఱ గిరిజామనోహరా॥

17. సర్వమేహములకుకషాయము.

క॥ ఇలవెదురాకుఫలత్రయ । ములుముస్తలుపాటవేళ్లు ముదము నక్వాథం । బలరగమేహరుజమ్ముల । బలునరుననణగించుననియె భావజహరణా॥

18. జ్వరశూలకషాయము.

చ॥ ఘనముగ తెల్లపుల్లడవి కందయుపిప్పలికట్టెపాటవేరో । నరినముల్గచకర్యయును నొప్పగ నెండిన చిత్రమూలముం । దనరినయీకషాయము ముదంబునద్రావినసూక్ష్మశూలలన్ । దునుమునటంచగస్త్యమునితో సురవైద్యుడు దెల్పెనీశ్వరా॥

19. పైత్యకఫాదికషాయము.

చ॥ ఘనముగ రెల్లవేళ్లును సుగంధియు మోదుగవేళ్లుమానుబ । స్సునుత్రిఫలాలుపాటపసపున్ దగనిండుపుకాయవేప వేళ్లును దగజేయుక్వాథమునిలంగతపైత్య కఫప్రమేహముల్ । దునుమునటంచగస్త్య మునితోడన నెంగిరిజాత్మనాయకా॥

20. లాజాదికషాయము.

మ॥ ధనియాల్ నేయియుతిప్పతీగయును ముస్తల్ పిప్పలీయుగ్మముల్ । ఘనశొంఠీన్వెస గాచుక్వాథముతగంగా నెంతయున్ సేవచే । ననయంబొప్ప

గళదిన దాహమతిసారాజీర్ణదోషజ్వరాళిని దునాన్మడునటంచు బల్కెదయ కాళీశాయకాశంకరా॥

21. పాండుశోభలకుకషాయము.

గీ॥ పాతచిట్లాముగలిజేరుపరగశొంఠి। జలగు సామాౢణిత్రిఫలము చిత్రమూలు। మావుపంచితమునుగాచినట్టిక్వాథ। మలరిపాండుశోభలద్రుం చునని యెంభగణ॥

22. వింశతిమేహాలకుకషాయము.

మ॥ ధరణిన్ యేలకులున్ లవంగములుముస్తల్ మంచిగంథంబునన్। గొరలున్ మిరియమునాకుపత్రికముబాగొప్పంగ నాశొంఠియున్। యురయన్ ద్రాక్షఫలంబులుండగుకషాయంబొప్పగాగొన్నచో సర విన్వింశతిమేహముల్చెడు ననెన్ సర్వేశవిశ్వంభరా॥

23. సర్వశూలకషాయము.

గీ॥ కలబందగుజ్జుమిరియాము। అలరగ క్వాథంబుచేసియత్తివేడుకతో నిల నెవ్వరైనగొనినను। బహుశూలలబాపునని యెభావజహారి॥

కషాయప్రకరణము సమాప్తము.

౧ షస్వరాంజనము.

ఔషధప్రకరణము.

1. సర్వజ్వరకులాంతకరసము.

సీ॥ గంధకంబును తాళకమును గిలికమును వసనాభి రసములు వరుసగాను। సమభాగములు గూర్చి సర్వపాదాంశంబు త్రికటు చూర్ణము గల్పి తీరుగాను। ఆర్ద్రికరసము చే నలరంగ నొకరోజు మర్దించి మాషప్రమాణ ఘుటికములు జేసి యనుపానములతోను సేవింప సన్నిపాతములను సమయు జేసి। సప్త జ్వరంబుల తప్తంబు గావించి యైకాహికజ్వరములనణచి వేగ। విషమశీతజ్వరంబుల వికలపరచి। సర్వజ్వరములబరిమార్చి గర్వమునగు। జ్వరకులాంతకమను పేర జగతిబరగు। నలరునని చెప్పె మహిభూషయభ్రికేశ॥

2. ఆనందభైరవీరసము.

సీ॥ గంధకంబిం గిలికము నాభిపిప్పళ్లు వెలిగారమును శొంఠి మిరియములను। సరిభాగములు గూర్చి నవరనిమ్మపండ్లరసమ్ముతో యామత్రయంబునూరి। గుంజప్రమాణంబు ఘుటికలుగా వించి యనుపానబలముతో నలరగొనిన। కాసశ్వాసాజీర్ణ కఫవాతశూలల ద్రుంచి జ్వరాలను కొంచపరచి। సర్వమందాగ్నిదోషముల్ సరవిగాను। నణచి యారోగ్యమును దీపనాగ్ని యొసగు। నెలమి నానందభైరవి పేరులు ప్రమిగుల। మర్త్యమందుండునని జెప్పె మారమార॥

3. సన్నిపాతభైరవీరసము.

సీ॥ గంధకంబును తాళకము పారదము మణిశిల వెలిగారంబులలరసము। వసనాభియును మూడు నతులు నన్నింటిసమ మింగిలీకమునమరగూర్చి।

నల్ జేసియుమహితకుక్కుటపుటంబొనరించి వల్లార్చిదనరనదియు। తద్రసం
బులచేతతగ రెండుదినములుమర్దనమొనరించిమానితముగ। ఘుటికలుగా
వించుకొనిపూటకడ్డిగెత్తును పానములతో డనలరగొనిన। పక్షవాతముపార్శ్వవా
బలుకంపవాతముల్ పదమూడుసంధులబలములణచి। సూతికావాతముల్
శూలరోగంబులసొంపులణచియుచాలనింపుగాను। సర్వరోగములనుదంతిస
ముదయంబు। కొదమసింగంబురీతినిమదమణంచి।వాతరాక్షసమను పేరవన్నె
మీర। దాల్చివిహరించుననిపల్కెదాసపోష॥

9. మేహాంతకరసము.

సీ॥ పరిశుద్ధతామ్రంబువరనాగవంగముల్ కాంతభస్మమునభ్రకం
బుతాళ। కముపారదము వెలిగారశిలాధాతుసమభాగములుగూర్చి సుమహి
తముగ। ఖల్వంబులోనుంచికన్నె నేరసాన। మర్దనల్ జేసియుమానితము
గ। దశపుటంబులు చేసిధరణప్రమాణంబు తేనెతో సేవింప తేజమొప్ప। వింశతి
మేహరుగ్వంశముల్ద్రుంచియు బహుమూత్రరోగముల్ బారదోలి। దేహ
పుష్టిచిరాయువుదీపనంబు। నతులితారోగ్యవీర్యములలరనొసగి। మించిమే
హాంతకాఖ్యతోనంచితముగ। వెలుగుననిదెల్పెధన్వంత్రివేదవేద్య॥

10. దివ్యచింతామణి.

సీ॥ కాంతలోహమునభ్రకము హేమ భస్మంబుసింగిలీకమునాగ
వంగములును। మౌక్తికభస్మంబుమంజుప్రవాళంబుకస్తూరిరసరాట్సుగంధక
ములు। సమపాదములుగూర్చిసర్వపాదాంశంబు వత్సనాభియు వేసివన్నెగా
ను। ఖల్వంబులోనుంచిగలయపెన్నేరుచే। మర్దనమొనరించిమహితముగను।
మాషమాత్రప్రమాణమాత్రలు జేసియు పూటకునొకమాత్ర పుచ్చుకొనిన।
పంచపాండుప్రమేహమంచితరోగముల్ ద్రుంచివాతరుజాళినొంచివేగ।సర్వ
రోగంబులను మేఘసముదయమును। మారుతమురీతినణచియుమానితముగ।
దివ్యచింతామణియనంగ దేజరిల్లు। ననుచువింధ్యారితో దెల్పెనభ్రకేశ॥

12. సూతికాభరణము.

సీ॥ గంధకమును తాళకము పాదరసమును నాభి క్రింటులోహమభ్రకం
బు। తామ్రభస్మంబు నణశిలపాల తుత్థనే పాళములు గరళ హేమమాక్షికంబు।
సింగిలీకము నాగవంగసురాకార మెలిగారకరకాయ వెండిభస్మ । మును సైం
ధలవణమిమ్మ గజాజికాయలు సమభాగములు గూర్చి సరవినిమ్మ । పండ్లరసం
బల్లరసంబు చిత్రమూలరసంబు ముస్తలరసము తులసి। రసముల వేర్వేరపాసగ
మర్దించి యును మాషప్రమాణంబు మాత్రగానిన । సూతికావాతకఫసన్నిపా
తగుల్మ। పాండుశ్లేష్మజ్వరంబుల బాపు భాష్య। సూతికాభరణరసంబన సౌ
ఖ్యమీర సీమ సౌషధమును దెల్పె నెలమినభవ॥

—12. సూతికాభరణము.—

(రెండవ ప్రకరణము.)

సీ॥ వసనాభిగంధకరసమింగిలీకంబు తామ్రభస్మములో హాతగర
ములును। సహోషమూర్ఛ్నపగాహామహిభాగపిత్తముల్ సమభాగములుగూర్చి
క్రమముగాను । పంచకోలరసానపండ్రెండుజామములుభావనల్ జేసియుభాసు
రముగ । అరచిన్నమౌషధంబను పానములతో డజిన్నసుగోగాలవన్నెనణచి।
సర్వసూతికవాతముల్ సంహరించి । జ్వరగణంబులనణచియుజ్వలతసూతి।
కాభరణమనజగతి బ్రఖ్యాతినొందె।నని మునీశ్వరుతో బలెర నాదిప్రగుష॥

13. మహాక్షయకులాంత్యము.

సీ॥ వసనాభిరసమునింపెసనొక్కొక్కపాలు లోహము రెండుపా
ళ్లైనరతామ్ర । మంతియెమూడుపాళ్ళమర గంధకమభ్రకమునాల్గుపాళ్లు
శంఖంబునకైలె।యలరవంగమునైదుపాళ్లుగాగూరిచియున్నియుఖల్వంబునందు
నునిచి।ఘనముగాపిప్పలికషాయరసంబుననొకరోజుమర్దించిప్రకటితముగ। ఘు
టికలుగావించికుడుపగాననుపానములతోను సేవింపగలశితముగ । వింశతి
క్షయరోగవిదళనంబొనరించి కాసరోగంబులగ్రమంచి। యా బృసశ్లేష్మపై

త్యముల్ గబ్బసముగ। నణచిబలమున పుష్టియునలరగాను। చారు తేజంబొసం
గును తుష్టియిష్టతార। నామమున నొప్పనిబలెకా శ్రీమహేశ॥

14. రసవంగము.

ఉ॥ అరయగ రెండుపాళ్లు తగరంబు రసంబొకపాల్ గరంగిచె। ల్వల
రగ వంగకర్పూర శిలాజితు గల్పియు వల్లమాత్రముల్ । చెలువుగ సేవ జేసినను।
శీఘ్రముగాను ప్రమేహగ్రంథులన్ । బలములణంచి మేహములబాపి సుదీపనవి
స్ఫురింపియున్। యిలరసవంగనామమున నెంతయు నొప్పను నెన్గిరీశ్వరా॥

15. పూర్ణచంద్రోదయము.

సీ। కాంచనంబొక పాలు ఘనరసం బెనిమిది పాళ్లును పదహారు పాళ్లు గంధ।
కము ఖల్వమున నంచి కలబందరసమాత్ర బత్తిపువ్వుల నీట భాసురముగ। మర్ద
నల్ జేసియు నూపిరంబున గాజుకుప్పెలోపల నుంచి కుదురుగాను। సికతయం
త్రంబునను కరోజావండిన నరుణోదయచ్ఛాయ నలరియున్న। కుప్పెచల్లార్చి
యందొప్పు నౌషధము నింపొందగా దీసి యానందముగను। కస్తూరి జాపత్రిక
ర్పూరమును నంచి పిప్పలావాలతో నొప్పుగాను। గుంజప్రమాణంబు గోరుచు
గా సేవింప పాండుక్షయంబుల బారద్రోలి। వింశతి మేహరుగ్వంశముల్ బాపి
యు కాసపంచకముల గర్వమణచి। బలుపిషసంయుక్తఖలు సర్పముల నెల్లబరి
మార్చుగ నడుసుగిదిజగతి। సర్వరోగంబుల నదృంచి గర్వమెసగ। వీర్యబల
మున్నతత్వంబు వెసనొసంగి। పూర్ణచంద్రోదయాఖ్యతో పొలువుమీర। మర్త్యు
లను బ్రోచునని దెల్పె మారదూర॥

వసంతకుసుమాకరము.

సీ॥ రసగంధకరౌప్యముల్ ఘనముగా వేర్వేర రెండేసి భాగముల్ మం
డీనముగ వంగనాగంబులు వరకాంతభస్మంబు మూడేసి భాగముల్ మదము
గాను। సారదాభ్రికములు పగడముల్ ముత్యాలు పాళ్లు నాల్గేసి గా భాసుర
ముగ। ఖల్వంబునం దుంచి గరిదుగ్ధముల చేత నాశనేక్షురసానవస్నేమీద। పి

ల్లి తేగలనరటిపక్లిరు మాలతీశ్రీచందనంబుల చెరుకునీట । చెన్నుగాచామం తిపన్నీరముల భావనములుజేసి కస్తురినెలమిగలపి । వల్లప్రమాణంబువరుస గాస్సేవింపపైత్యమేహగణాలబారదోలి । వింశతిక్షయరోగవంశముల్ఛేదిం చి । పాండుగుల్మంబులపరిహరించి । రాక్షసులద్రుంచువిష్ణుచక్రంబుపగిది । సర్వ రోగంబులనణంచుసరసముగవ । సంతకుసుమాఖ్యతోడనుజగతియందు । రా జిలుచునుండుననబల్కె రాజమకుట ।।

భి ష గ్వ రా ం జ న ము స మా ప్త ము.

మఱియొక వైద్యగ్రంథమునందలి ఔషధయోగములు.

17. రాజమృగాంకము.

సీ॥ రాజమృగాంకంబు రమణతో వినుపింతు తారకాంచనలోహ తామ్రములును । వైక్రాంత కాంతలంబు వంగాభ్రకంబులు నాగర మౌక్తికనాభిసమము । భాగములుగా గావించి పారదభస్మంబు నన్నిటి యెత్తున నలవడించి । శాకరనిగుడాండి కాచి కల్లర వేపరసముల నొకనాడు పోసగనూరి । వజ్రమూసను జేర్చియుంపలుగాను । లోనను నుంచియు నొక రోజులోన పుటము । వేయు నొప్పారు ధరలోన వీరవర్య । రాజ రాజమృగాంకంబు రమణమీర॥

గీ॥ క్షయయు మాంద్యజ్వరంబును శ్వాసకాస । పాండుకామలపీనస ప్రదరప్లీహ । గ్రహణివిణ్మూత్ర కృచ్ఛ్రాధికముల నెల్ల । మానుదీనిని సేవించ మానవేంద్ర॥

18. వాతరాక్షసము.

సీ॥ పారదభస్మంబు బలి నాభిమణిశిల కాంతంబు నాగంబు కఫరిలోహ । తారవంగంబులు తామ్రసౌవర్ణ బుదరద హేమమాక్షిక మరదళంబు । మైలతుత్థము శంఖవెలిగారము వరాట భస్మాభ్రకములు నేపాళములును । సమభాగములు నన్ని క్రమముగా గూర్చియు నార్ద్రకరసమున నదియు రెండు । దినములును నూరి కాచను దిట్టపరచి । వాలుకంబున రెండు యామములు వండి । సాంగశీతలమైనను చకటించి । వాతరాక్షసమని ప్రఖ్యాతిగాను॥ ఉ॥ వాతము పక్షవాత ముఖవాత ధనుంజయవాత శుష్కకల్ । వాతములాదిగాగలుగు వాతములం బరిమార్చి ధాత్రిపై । ఖ్యాతిగ వాతరాక్షసము భావన జేయగ నొప్పునంచుమున్ । ప్రీతితో నెన్ని రిట్లు వర భేషజులందరు రాఘవేశ్వరా॥

19. ప్రళయాగ్నిరుద్రరసము.

సీ॥ అభ్రకమణిశిల హరితాళకంబులు నయి జేసి భాగాలు నమరపరియు । బలి నాల్గు పాళ్లును పాలశుద్ధము నాగుదరదటంకణ విషద్వంద్వమరయ । నింబీకరసంబుని పొంద నేపాళ తామ్రలోహములును తగను నొకటి । జేర్చేడు

బాలనుచాలువొందమర్దించి పంచకోలములను పరగనూరి । యార్ద్రకరస
మునుఆట్లనెచిత్రకషాయమునొకరోజుపాయనూరి। రాగిపాత్రలోనిడిరస్యా
వాలుకమున రెండుజాములునిండవండితీయ। పేరుబెట్టిరిట్లుప్రీతినిప్రళయాగ్ని।
రుద్రరసమటంచురూఢిగాను। సకలరోగహరముసరవిగనీయంగనను చనుడివి
రిట్టులార్యవరులు॥

20. జ్వరములకునాభిమాత్రలు.

ఉ॥ నాభియునొక్కయంశమును నందులయర్ధమునల్లమందునున్
శోభితసిందురంబుల శొంఠివరీచియుకట్వలతోడా । ప్రాభవమైనయుష్టి
కయుపన్నగసిందురభాగమున్నిటన్। వైభవమొప్పమర్దనమువాకుడుజంబిర
ఆర్ద్రకంబులన్॥

21. ప్రాణేశ్వరరసము.

సీ॥ హరితాళపారదవభ్రకగంధములేసి సమంబుగసన్ని వేసివజి
యు। నేలతాడిరసాననేర్పుగాద్వినంబు మర్దించి కాచలోమజ్జియునించి।
వాలుకాయంత్రాననొకనాడుమందాగ్నిపాకంబుగావించిపరగదీసి। కాంచ
నబీజాలగలతైలమటువేసిత్రికటుకతైలానసమనూరి । కరకతాడిధాత్రికా
సరసల్లేరుతెక్కలిగలిజేసుతప్పతీగ। గుంటకల్గరాకుగొడ్డుకాకరదుంపచేదిపొ
ట్లదళముచిన్నములక। పసరులనొకజాముపరగగనూరియుమత్స్యకేశిభాగ
మహిఫకిటుల। చేదికట్లువేసిచేయంగప్రాణనా । థరసమంచుననిధారుణీం
ద్ర॥ గీ॥ గురిజగింజెత్తునివ్వంగకొదువలేక।సకలసన్నులుజెడునునిస్సంశయం
బుటంచుబలికిరివైద్యులీయవనిలోన। దీనిమహిమంబదెంతనితెటపరతు॥

22. పాశుపతాస్త్రము.

సీ॥ పాలతుత్థమునుశ్లీపాషాణమునుగౌరిపాషాణములును నేపాళ
ములును! వసనాభిహరితాళ వెసమైలతుత్థముగొడ్డిప్రస్తరమునుతుల్యముగ
ను।యున్నిటికినిసమమేపారరసమునుఖల్వంబులోనిడిగట్టిగాను । జిల్లేడుబాల

నుజేర్చుచుమర్దించిపోలికాయంత్రానవ్రేలగట్టి। జాముతడవువండిచక్కఁగ
దీసియుబాగుచేయను వేసిపరగనూరి। బ్రహ్మరంధ్రంబుగోరిగించి బాగుమీర
కత్తివాట్లనువేయించి గ్రక్కునంత। గురుజగింజెత్తుతలనంట కొందువహ్ని
సన్నిపాతముబోవుదీననిస్సంశయంబు। గానదీనినిపండితఘనులుభువిని। పాశు
పదమనుపేరిడిపలికిరంత॥

23. లోహరసాయనము.

సీ॥ ఉక్కురాపొడిపాలునొప్పారరసమంత గంధకమాకెంటకలియ
బోసి। కలుబందరసమునఁగట్టిగమర్దించి తార్క్ష్యభూతమ్ములోతగనమర్చి।
ఘూతమూసియు దాని మొనరగగప్పియు గజపుట మొక్కటేదనమునివ్వ।
సాంగశీతలమునఁజక్కఁగాదీసియు త్రికటుకపాయనపవనంబునూరి। తెల్లగలిజే
రుసాగయుతిప్పతీగ। అడ్డసరమునుగొబ్బియునర్కమూలముల్ మందారశాల్మలి
వల్లెమువార్ధ్రివముల। గుంటకల్గరరసమును గూర్చిమరియు వీటిరసములు వేర్వే
రనిడియువేగ। నూరియొక్కొకపుటమునొనరవేసి। సాంగశీతలమైనను స
రవిదీయ। లోహరసమని యెన్నిరి రూఢిగాను॥

గీ॥ శ్వాసకాసపాండుభగందరములు శ్లేష్మ। పిత్తచిహ్నజాఠరప్లీహ
వ్యాధి। శతములణచనిదియె సాధనంబునుచును। చేతుకిట్లు సరను సిద్ధమతులు॥

24. పూర్ణచంద్రోదయము.

సీ॥ గాంగేయమొకపాలు ఘనరసంబనిమిది పదునారుపాళ్ళనుబలి
యుగూర్చి। పైడిప్రత్తిపుష్పపసరునమర్దించి కలబంధరసమునకలియనూరి।
మూడుదినములునైన వేడుకనటుదీసి కాచకుప్పినుంచిఘటములోన। వాలుక
యంత్రాననొనరగనది జేర్చిమూడుపహర్ములచేత మొనసివండి। కదుగునప్పుడు
బాడువంగగట్టిమైన। శీతలంబునదించియు జేష్టమొత్తు। జాజికాయయుమరి
యాలు జాజిపత్రిపచ్చకర్పూరకస్తురుల్ బాగుమీర॥ జేష్టమొత్తులవంగాలు
జేర్చిమఱియు। మాదిఫలసారమున దానినుమతనూరి। పూర్ణచంద్రోదయం
బనిపొగడిరిట్లుమానవ మొతును సేవింపమానురుజలు॥

ౣజరసము.

రపిప్పలి యభ్రకగంధక మరిచములను।
వలవణంబుదరదంబుర సముసమము । హం
చిపొందు గాకుకుటపుటము వేసి। సాంగశీతల
ంబు జేసియు సొంపుమీర। మాషమాత్రంబునను
జ్వరములు వేకలు వేగవదలు। పథ్యమిచ్ఛాప్రకారంబు
నచు జెప్పిరి వీనినో యబ్జనాభ॥

మైాడీలవ
సపాదిర
స్నైనసన్న
పానమమ
పరగజే

క॥ ఒడక్ష్వజరస సేవను। పరువులు బెట్టించు నెట్టి పాయనిజ్వరమున్।
నరులను వేధించు క యది। యరుంపడి వెడిపోవుసు మ్మా యుర్వీనాథా॥

26. శాంభవీరసము.

సీ॥ కరకకాయయు శొంఠి గారీశిలంబును గంధకంబును వెలిగారరస
ము మొదనే పాళమమర గనదిగూర్చి జంబీరరసమునజకగాను । మూడు
దినములునూరిముద్ద యూ కుటనిడిమూత మూసియు చేలమృత్తికిచ్చి । కుకుట
పుటముననొ మరొప్ప గా వండి సాంగశీతలమునజకదీసి। మె త్తగానూరియౌ
షధమొత్తు కును। దశమభాగంబుమిరియాలుతగను నైను । భాగముులు నాభిక
పనపరగగూర్చి। గురిజమాత్రంబునిచ్చినగుదురురుజులు॥

గీ॥ ఆవు పెరుగును నన్నంబునను దినంబు। పథ్యమీరీతి యనియును పలి
కిరంత। భేషజంబు జేతురంత యు బెంపుతోడ। రమణనో వ్వారు శాంభవీరసము
వినుము॥

27. నారసింహరసము.

క॥ రసబలిశిల నేపాళము । వసనాభియు గౌరిశిలయునాయభ్రక
ముఁ। వెసనమము వేసికాకర । పసరునదినములను రెంటబాగుగనూరన్॥

క॥మూకుటనుంచియు మూతిడి। ప్రాకటముగ కుకుటాగ్ని పాకము
జేయన్। కీకుగదించియు మగుసను । సాకోనిమ రెండు కుంమమతి
యున్॥

క॥ అంతకరాటంబుననిడి ... ౦డియుపేక్
వింతగదీరునుజ్వరములు। సంతతశుభక

28. విశ్వంభర.

చ॥ రసమునుయింగిలీకమునురమ్యత ... ౧। పొసగ
గనాభిమెట్లుసమమొప్పగసన్నిగముహంసపాదితి ... ౦రో జాలును
దానసునూరియుకుక్కుటాగ్నిచే। వెసనిడికూర్మపిత్తము ... ౦౦చివరా
హాచేమచేన్॥

గీ॥ ఇట్లుమదిగాంచితీసియునెలమినడియు। ... మాత్రంబునిచ్చిన
కుమురుదోష। జ్వరములునుసన్నిపాతాదిజాడ్యములును। అసిరివిశ్వంభరంబ
నియమములోన॥

గీ॥ సింధురమురోచనమ్మునచిత్రమూల। ... ౦బుభావమ
ముగదూంచిసరియు। గుంటకలగరరసమటుగూర్చినూర। ... ను
చువెలసెనదియు॥

గీ॥ చణకమాత్రంబునూత్రబుచకుజేసి। తేనెనోక ... నిట్లు
దినగ। శ్వాసకాసలుబోవుసంశయములేక। యనుచుజెప్పిరి యూతీతి న ...
వరులు॥

29. ... రసము.

చ॥రసబలియు ... కంబులునురవ్యాపరంబుగమూడువాళ్లు ... సాగ
నూరిమెండనికిపొందు గపుకాసనుకుకుటాగ్నిచే। వెసనిడితీసి ... పి
త్తములందగజేసినూరియున్। ససిపడనివ్వగాజ్వరముసన్నులమానుభ రాం
తకంబునన్॥

30. త్రివిక్రమరసము.

చ॥ రసమునునాభితాళకమురంజలమూడుసమంబుగాగనే। పొస
గగగుంటకల్గరసమున్దగబోసిమదించిమూసనుక్। నుసిపడసుంచివాలుకను

జకట-గవ ...సజనదించినందగ త్రివిక్రమ మెంప్పను
చిత్రవై శ్రీ
గీ రుసనదియు । మాషమాత్రంబునిచ్చినమున
లకంత । నిస్సంశయంబు । ననుచు నుడివిరి వైద్యులో
యవనినా

31. జయవిక్రమరసము.

గీ ...తాధిహరి తాళ వెలి గారమణిశిల సమమున ఖల్వాననమరసుం చి। జంబీర... మూకాళగము నాల్గోలయం త్రంబున వ్రేలగట్టి। జాముమను వండంగ జనర గాదీసి సేదూరణాంబు గాపించిచార్ద్యమును। నుత్స్ఫటి త్తానను మరి శుభావన జేసి దినమును ఉంచంగతీరునదియు। ...జయవిక్రమరసనున జె ...యు। దీని మహిమంబు గొనియాడగాను దరవె। యెనను... నడిరి వై ద్యులిమ...రి॥

32. సూతికామువుఖము.

సీ॥ సూతికామువుఖముటుసాంప్ర గావినుమింతునీరోగమంత యయు సైఖమివిను । మణిశిల తాళక మైల శుద్ధమునాభి పాలతు ద్ధముయును సేపాళ ము లను। సైం...సౌవర్చ గంధ కాభ్రంబులు దరదటంకణములుతగునసమము. ఇంతెసె న బును సెప్పెడగూర్చియు పేపవిత్తులనూ నెవేగ జెచ్చి। మూడుదినములు ...ర్ధించిముదముతోడ। దినముడోలను వండంగదీసిమరియు । నల్లసర్పము ...టనదియు రెండు। దినములను భావనము జేసితీసినిమ్మ। పులుసునను బో సియనుతు గాసలమిదీసి॥

గీ॥ బ్రహ్మరంధ్రంబు గొరిగిపైపరగక త్తి। వాట్లు వ్రేయుంచినాలుగు వడ్లగింజ। లెత్తు వెక్కించినప్పు జెయింపు మెరయ । సన్ని వెకురులుతీకరులయు సమసిపోవు॥

33. సూ॥

సీ॥ గాంగేయమభ్రకగంధక ౦బునాగ
భస్మ । వంగంబువెండియు వైక్రాంతరసం సమమ్ము
గూర్చి। నిగుడాండకాకరనిమ్మరసంబులుగలి కు । చిత్ర
మూలముతులసిజిల్లేడుకల బందబొడతరసిరిబొ గరసముల
యదియునుదీసిమరియు। మర్దనముజేసియంతటమం పైలోసిడి
వాలుకనొప్పవండి । సాంగశీతలమైననుజక్రదీసి । చూర్ల చియంత
యుచూర్ద్యముగను॥

క॥ సూకరమయూరకుక్కుట । కాకోదరమహిపతురగ కప్పలచే
దున్ । శీఘ్రగవేసీటుసూరగ । ప్రాకటముగనదియుసూతికాభరణముగుణ॥

క॥ సూతికకానగవచ్చిన। మోదముతోనివ్వసన్నమునుమ్ముట్టె [illegible]।
భోజనమదియుక్తముగా। మేదనిపథ్యంబుజేయ మేలగునధిపా॥

34. మృత్యుంజయ రసము.

సీ॥ తామ్రంబురసముననుతాళకబలితామ్ర సాగరఫేనముల్ సమము
గూర్చి। బొత్తిమంపరసానపొందుగమర్దించి వజ్రమూసనుబెట్టివలను ।
గజపుటముకరాటిగావించివండియు సాంగశీతలమైనచక్రదీసి। అ త్స్య
కుకురమయూరాహిచేదులు నాలుగుజాములునమరనూరి। తత రిగియం
తతదనపానమమర। రెండుగురిజలెత్తురీతినివ్వ। సన్నిపాతరుజలుసంశయిం
పకబొవు। మృత్యువిజయమనిరిసత్యమరయ॥

35. లోకనాథరసము.

చ॥ రసవిషగంధతామ్రములు రంజిలలోహవరాటభస్మముల్ । పొస
గకటుత్రయంబు సమముప్పగనన్నియుతెల్లగజ్జైను । వరుసనవజ్రవల్లరస
వాళములకదగనూరికుకుటా। గ్నిసరిపడంగనిట్లునుడికించినినొప్పునులోక
నాథమె॥

——36. వాతాంతకరసము.——

సీ॥ గాంగేయతామ్రముల్ కాంతభస్మములోహ తారంబు వైక్రాంతతాళకములు । బలిరసభస్మముల్ పగడచూర్ణంబును నేకాంశలన్నియు నెలమిగూర్చి। వావిలిజిల్లేడు వరహంసపాదియు నడ్డసరము కల్గర కురసము। వేపచక్కెరసంబు వెసనిమ్మపులుసును గలిజేరుసారంబు కలియనూరి। వజ్రమూసనిడుచు వరుసగా నాయేడు పుటము లేసితియ్య పూర్ణముగను। రోగశతముల నణచు రూఢిగ వాతాంత। కరసమనుచు వైద్యఘనులనిరి॥

(*) 37. క్షయకుఠారము. (*)

సీ॥ రసవిషగంధకరజితాభ్రకంబులు మౌక్తిక సౌవర్చమాగధులను। నాగవంగంబులు నాగకేసరముల్ పిద్రవమాదూర వెలయతామ్ర । షకలక్రియకోష్ణనల కుంపరాష్ట్రింబు కాంతలోహము శిలిగారములును । సమముగా నన్నిటి క్రమముగ గూర్చియు కల్వాన చేసియు ఘనతగాను। వాకుడు గలిజేరు వావిలినల్లేరు అగ్నిభృంగి ఓషమంచపాది। ఆర్ద్రకరసము నమరయామము నూర జెల్లు క్షయకుఠారి మెల్లజగతి। నూరియావదిన బూనక పథ్యము। జేయవలయు దీని సేవవేళ॥

(*) 38. నీలకంఠరసాయనము. (*)

సీ॥ రసబలిలోహముల్ వసనాభి నేపాళ చిత్రక తాళీశపత్రకములు। యేలకుల్ మోడి యనిలవిళంగంబులు ముస్తలు రేణుక మోడి సమరు। త్రిఫల కేసరములు త్రికటుక తామ్రంబు । కవముతో నన్నియు సమముగాను । కల్వంబులో నుంచి గలిజేరు పసరున భృంగార్ద్రకేషులలను పిడిసి మరాదు। దినము లెల్ల నుమర్దించి దిరముగాను చణకమాత్రలు। ఘనమాత్రలు జక్కజేసి। యివ్వ పాంచు జ్వరంబుల వెట్టియైన। పాయు నీ నీలకంఠరసాయనమున॥

(*) 39. సిందూరభూషణము. (*)

చ॥ రసబలియభ్రకంబులను రంజిలుటంకణముకర రీతిగా । పెసనిడి కృష్ణకాంచనపు వేరుగ సంబుసజాము నూరియుక్ । మసలక హంసపాదిరసము

ర్ధనర్ఘూముసుయార్ద్రకంబునకౌ। విసువకనట్లు చేయనగు విశ్వతసిందురభూషణంబనకౌ॥

—40. వాతవిధ్వంసము.—

ఉ॥ పారదవంగతామ్రములు భాగసమంబులునాగలోహముల్ । ఆరయనట్లగంధకమునభ్రకటంకకటుత్రయంబులా। మేరయునాఖియుగ్మమును మేదినిధాత్రియుకల్లరాగ్నికా । సారకటుత్రయాత్రి ఫలసారములందగనూరగాదగున్॥

గీ॥ ఇట్లు చెప్పినవస్తువులెలమినాల్గు । యామములుమర్దనము సేయజగతినిదియు। వాతవిధ్వంసమనుచును వైద్యులనిరి । యిదియు సేవించరుజులెల్లయాగునండ్రు॥

—41. భద్రకాళీరసము.—

సీ॥ విషమునుగంధకవెలిగారవభ్రక మాగధనాగరమరిచములును। రసమును సైంధవలవణంబుధుత్తూర బీజముల్ సమముగా బెట్టినరియు । చూర్ణంబు గావించిసొంపొందమూసను రెండుజాములు దాకవండితీసి। సాంగశీతలమైనసరవిగాదీసియు మీను చేమను వేసిపూనినూరి । మగుడమర్దంజేసియు మాషమాత్ర। మిదిత్రికటుకషాయాననివ్వదోష । జ్వరములును సన్నాలును వేగపోలగుభద్ర। కాళిరససేవనను చును ఘనులనిరి॥

—42. ఉమామహేశ్వరరసము.—

సీ॥ రసమభ్రకంబులు వెససమంబులు బెట్టి చీకువెల్లిరసానటికుగాను। మర్దించిగోళనుమరియుంచితీవ్రాగ్ని రెండుజాములువండి మొలమిదీసి। కోలిపిత్తంబునునూప్పుకుయామంబు మర్దించి యదియును మాషమాత్ర । మిష్వంగజ్వరములుసంగముగనిపారు లేడిగములకరణిలేచిపోవు। నిట్టియౌషధమునుపథ్యమింపుగాను। తీయనగుకూరచల్లయుబోయువలయు । ననుచుజెప్పిరివైద్యులేయవనిలోన। పాగడనొప్పారునిదియును ధూందిమహిమ॥

43. నారాయణరసము.

క॥ వెలిగారమరిదళంబును। బలియును మైల్ తుత్థమొకటిపాలుగమరి యేయుం। గలిజేరువేళ్లరసమున। నలరగమూనాళ్లునూరనదిమరియంతన్॥

గీ॥ డోలయంత్రానవది రెండుజాములమర। యీసరవెయుంచియాపదమిట్లువండి। యడ్డిగెత్తును సేవించనద్భుతంపు। జ్వరములణగునుదీననుజగతియందు॥

44. భార్గవీరసము.

గీ॥ బలియురసమును నేపాళభాగమమర। రావిచకకాకపాయాన నలరనూరి। యీకసంబునడోలనుయొలమిజాము। వండిపదిలంబుగా దీసివరుస నదియు॥

గీ॥ మాగధంబును చక్కెరమరియుగూర్చి। విషమజ్వరములకివ్వంగ వేగబోవు। మారుతాహతిబోవు మేఘములకరణిపరగ। నోపప్పరుధరణిలో భాగకావంబు॥

45. ఉత్తమాగ్నికుమారము.

సీ॥ రసమును నాభియు వెసనమంబులుగూర్చి యగ్నిమూలరసాన నవియుదినము। మర్ది యింతయు మంటిమూసనుసడి వాలుకాయంత్రాన నొకటిదినము। వండియునదిదీసి మైళంజెయదియంత భూమాప్రటమొంక్కటిపొం దుగాను। త్రికటుకమాయంబుదీసియుమర్దించి నాల్గవపాలనునాభిగూర్చి। స్త్రీ లియాకురసంబున నెలమినూరి। గురుజగింజప్రమాణాన గుళికజేసి। తప్పమిరి గివ్వరుజలునుదవ్వగారుగు। ఉత్తమాగ్నికుమారంబునోసరవినుము॥

46 సిద్ధాగ్నికుమారము.

సీ॥ బలియునురసమును వెలిగారనాభులు నాలుగునొక్కరీతిసమర గూర్చి। అర్కపత్రరసాననియట్లుమర్దించి వజ్రమూసను బెట్టివరుసనెడు। చీలమన్ను త్రికలిప్పి చెలువొప్పతుప్పెలో సిసుకబోసియుమూసనొనరనుంచి। నేలనుసటుద్రవ్వి సెర్పునగజపుట మేసియు నదియంతదీసి మరియు। గురుజగింజలం తగుళికలుగావించి తత్సరీతిదెలసితగనిడంగ। రుజులుపాసునననుచుమాధిగ బలికూరి। వైద్యజనములెల్లచోద్యముగను॥

—47. మహాదగ్నికుమారము.—

సీ॥ తాళమభ్రికతామ్రముల్ నాభియు నింగిలీకపురసమిట్లుమంచి। యుల్లిపాషాణంబునొనరంగనొకయెత్తు నన్నియుగూర్చియునలవడంగ। కల్లు రాకురసానకల్వంబులోనూరి కాచకుప్పెనునుంచిగట్టిగాను। చీలమృత్తికలిచ్చి చెలువారవంధాగ్ని వాలుకాయంత్రానవండిదీనను। దీసియదియునుశనగలంతేసిజేసి; మొట్టిజ్వరములకిచ్చినసుమట్టుపడును। నను చు వైద్యులుబలికిరియవనిరాధ। మహినిదనరుమహాదగ్నికుమారకంబు॥

==48. రాజాగ్నికుమారము.==

సీ॥ నవరత్నలోహములటుపంచలవణాలు రసన్నమంబుగనన్నిరహినిగూర్చి। ఉమ్మెత్తరసమునవొకనాడుమర్దించి చిత్రమూలరసానచెలగినూరి। గాజుకుప్పెనుంచికడునాలుజాములు వాలుకాయంత్రానవండినిగిచి। నను పానవశమునజనులకునివ్వంగ తీరునుమెటువంటిరోగములైన। పథ్యమిచ్ఛాప్రకారంబుపరగనినుము। నొనరరాజాగ్నియనుచునునుడివిరిట్లు। గురిజమాత్రంబుసేవింపకుదురునున్న। అశ్వనీదేవతలుబల్కిరనఘచరిత॥

—49. అన్యధాగ్నికుమారము.—

క॥ నవలోహంబులురసమును। యివిసన్నియుసమమునునిచ్చి యుదకరసానన్। యవిరళమునైదుదినములు। సవరగమర్దించికుప్పెసరిపడనను చున్॥

గీ॥ చీలమృత్తికలేదనుజేసినిదియు। వాలుకాయంత్రమునవండవలెను మెరయ। పదియురెండునుజాములుపరగనినుము। గురిజమాత్రంబుసేవింపకుదురురుజలు॥

—50. ప్రాణాగ్నికుమారము.—

చ॥ రసమునునాభిగంధకము రస్యముతంబుగగంధకంబునిం। పొసగగనాల్గుభాగములు పొందుగమర్చియుపర్వటాద్రిసం। పెసరడినూరిమూతనిడివేగమెఘాపుటమేసితీసియున్। మసలకమేకచేదుమరిమత్స్యముచేదునువేసినూరగన్॥

గీ॥ మహినరుప్రాణాగ్నికుమారకంబు। గురిజగింజంతయిచ్చినకుదురురుజులు। సంశయములేదుయనుచునుసరవిమున్ను। అశ్వనీదేవతులుబల్కిరబ్జనాభ॥

ఔషధయోగప్రకరణముసమాప్తము.

వస్తుగుణప్రకరణము.

పాదరసగుణము.

ఉ॥ సూతము సేవ జేసినను సూటిగ వాతకఫక్షయంబులున్। భూతభయవ్రణంబులును భూరిసవాయిఫిరంగులున్ మహా।వాతగుణాదిశూలలనివారణ జేసియు మోఘవీర్యమున్ । ఖ్యాతిగ దృష్టిపుష్టిఘనకాంతి నొసంగు నహీంద్రభూషణా॥

గంధకగుణము.

ఉ॥ మారిచచూర్ణయుక్తముగ మంచిసుగంధము సేవ జేసినన్। భూరిప్రమేహపైత్యరుజపూరితకుష్ఠగదాంకురంబులన్। బారగదోలి వాతములపై కుబికించి జ్వరాళి నొంచియున్। ధారుణిలోన గంధకము దారత నొప్పును జెన్ కృపానిధీ॥

నాభిగుణము.

చ॥ చిరతరవత్సనాభి నతిసేవ మొనర్పగ శ్వాసకాసలన్।గురుతరరోజనుక్షతులనుగల్మజలోదర పాండుశూలలన్। గరిమనుద్రుంచి పుష్టిఘనకాయదృఢాంగ చిరాయు విచ్చెడున్। నరులను బ్రోచుచుండు జగతిన్ నాభిసుధాసమం బరీశ్వరా॥

ఇంగిలీకగుణము.

క॥ అనుపానగరిమతోడుత । ననయము దరదంబుగాని చనఘుపుంజములన్। ఘనసన్నిపాతజ్వరముల।నణచియు దీర్ఘాయువొసగు నంబికనాథా॥

తాళకగుణము.

క॥ వర తాళకభస్మంబును। గరిమతో సేవింప సర్వకాసక్షయముల్।పరిణామశూలజ్వరముల। బరిమార్చియు పుష్టినొసగు భావజహారీ॥

కర్పూరశిలాజితుగుణము.

గీ॥ వింశతియగు మేహపైత్యముల్వంశములను।ద్రుంచితను కాంతిదీపనం బంచితముగ। నిచ్చుకర్పూరశిల దానినెన్నదరము। యనుచు దెలిపెను సురవైద్యుడీశవరద॥

మణిశిలగుణము.

గీ॥ మణిశిలను సేవ జేసినమానవులకు। నస్థిగతమేహజ్వరములనణచి గుల్మ। పాండురోగాదిశూలలబరదోలి।దీపనము సంగునని దెల్పె దేవదేవ॥

హేమమాక్షికగుణము.

గీ॥ మాక్షికము సేవ జేసినమానవులకు। శ్లేష్మపైత్యజ్వరజీర్ణచిహ్నములను। బాపిదీపనమారోగ్యబలమునొసగ। తేజమునమంచు నని దెల్పె దివ్యభిషజుడు॥

నేపాళగుణము.

క॥ నేపాళంబులదినినను। తాపశ్లేష్మాదిపైత్యదారుణబుజలన్।బాపి సుదీపనపుష్టియు। నేపుగసమకూర్చునని యెసిభచర్మధరా॥

రససిందూరగుణము.

మ॥ రససిందూరము సేవ జేసినమహారాజక్షయల్ కాసలున్।వసుసాజ్ఞజ్వరజాలమున్నుదర పాండ్వాది।ప్రమేహంబులున్। వెసనంహారమొనర్చి మర్త్యులకు నుర్విన్ తేజదీర్ఘాయువు।న్నసమానదృఢపుష్టిదృష్టియొసగున్। ఆర్యామనోనాయకా॥

రసకర్పూరగుణము.

క॥ రసకర్పూరముగొనినన్। వెసవాతక్షయలబట్టి వేమకతోడన్ భసితంబుజేసిమనుజుల కసమానద్యుతినొసంగునంబికనాథా॥

పాలతుద్ధగుణము.

గీ॥ పాలతుద్ధమునను పానబలముతోను । భక్షణము జేయబుజలను బారదోలి। శూలలనుధ్వంచి పైత్యము సొంపణంచు । ననియు జెప్పెను కుంభజుడభ్రికేశ॥

మైలతుద్ధగుణము.

గీ॥ మైలతుద్ధము సేవింపమనుజులకును । కుష్ఠరోగాదిదురదలుదుష్ట ఉదర।శూలలనుబాపిదీపనశోభనొసగుననుచు ధన్వంత్రి దెలిపెనునంబికేశ॥

వెలిగారగుణము.

క॥ వెలిగారముపొంగించియు। బలుజాజీఫలముతోనుభక్షణజేయన్। ఖలుగ్రహణజాలమణచియు । సలలితముగకాంతినొసగుసర్వజ్ఞనిధీ॥

చాతుజ్జాతకములగుణము.

క॥ సమముగచాతుజ్జాతక ।గముభక్షణజేయ పైత్యకఫజాలములన్। వమనప్రమేహగుణముల। తమిద్రుంచునటంచుబలికె తారేశధరా॥

పటికసురాకారంబులగుణము.

గీ॥ పటికసురాకారమను పానబలముతోను। మూత్రకృచ్ఛ్రాశ్మరిరోగమూలములను। ధ్వంచునని చెప్పెధన్వంత్రి దేవదేవ॥

పంచలవణములగుణము.

గీ॥ పంచలవణాలనను పానబలముతోడ। భక్షణము సేయశూలలబారదోలు। ననుచుధన్వంత్రి బలికెనానందముగను । భక్తజనపోషసర్వేశ పార్వతీశ॥

త్రికటుకములగుణము.

గీ॥ త్రికటుకంబుఘృతముతో దినినవాత । పైత్యశ్లేష్మజ్వరాజీర్ణ శైత్యములను । బాపియారోగ్యమొసగుశుభాసుగముగ । నవిలనలరించునని యెనుగరకంఠ॥

—త్రిఫలముల గుణము.—

గీ॥ త్రిఫలములు చూర్ణముగ జేసి తేనెతోను । భక్షణము సేయ కాసలబారవోలి। దీపనాగ్నియు నారోగ్యతేజమొసగు । ననియు కుంభజుఁడెఱిగించెను భర్గికేశ॥

—నీలాంజనగుణము.—

క॥ అరుదుగ నీలాంజనమును। గురుతుగ సేవింప నేత్రకుటిలము నెల్లన్। ఒరిమాచి దృష్టిపుష్టియు। నురుతర తేజమును నొసగును రగేంద్రధరా॥

—శంఖభస్మగుణము.—

గీ॥ శంఖభస్మము సేవింపజనములకును। సూతికా వాతరోగాది శూలలణఁచి। దీపనమొసంగునని జెప్పె దేవవైద్యు । డతులితానందరూప చరాచరాత్మ॥

—గవ్వభస్మగుణము.—

క॥ ఆరూఢభస్మమరుదుగ । కూరిమి చేగొనిన వాతగుణశైత్యములన్। మీరి హరించును దీపన। మారోగ్యంబిచ్చునని యెనమరి స్తుత్యా॥

—ఇంగువగుణము.—

క॥ ఇంగువనను పానముతో। రంగుగ సేవింప శూలలఘువాతములన్। భంగమొనర్చును దీపన। మంగమునకొసంగునని యెనార్యస్తుత్యా॥

—గుగ్గిలపుగుణము.—

క॥ గుగ్గిలము సేవజేసిన । దగ్గులశూలలను బట్టి దండించు వెసన్। నగ్గగ జేసియు దీపనమగ్గలముగ జేయునని యెనంబిక నాథా॥

—కెంపుభస్మగుణము.—

క॥ కెంపులభస్మము గొనినను। కంపితవాతాది శైత్యకఫజాలముఁ జక్కాఁ। జొంపముగ దృంచి చిరాయువు। నింపుగ దయసేయునని యెనిభచర్మధరా॥

——ముత్యభస్మగుణము.——

క॥ ముత్యములభస్మమరుదుగ। నిత్యముసేవింపరోగ నిచయములవెసన్। సత్యముగద్రుంచి తేజము। నత్యంతమునొసగుననియెనార్యస్తుత్యా॥

——పగడభస్మగుణము.——

క॥ వరవిద్రుమభసితంబును। గరిమతొసేవింపపైత్యకఫవాతములం। బరిమార్చి దేహసౌఖ్యము। నురువుగసమకూర్చునని యెనురగేంద్రధరా॥

—పచ్చలభస్మగుణము.—

క॥ పచ్చలభస్మముఘృతముతొ।నిచ్చగసేవింపగదనికాయములన్నిం। గచ్చిగ జేసియువీర్యము। నిచ్చునదైవవైద్యుడిందునిభాంగా॥

—పుష్యరాగభస్మగుణము.—

క॥ ఇలపుష్యరాగభస్మము।నలరగసేవింపపాండువతిసారములం। దొలగించిమర్త్యకోటికి। వెలయించునటంచుబల్కెవిశ్వాధీశా॥

—వజ్రభస్మగుణము.—

క॥వరవజ్రభస్మమరుదుగ। గురుతుగసేవింపరోగగుణములనెల్లన్ద్రువుసగనుద్రుంచిన ... ।నిరుపమతేజంబొసంగునీలగ్రీవా॥

—నీలభస్మగుణము.—

క॥నీలములభస్మమింపుగ। చాలగభక్షణముసేయతుయరోగములం। గూలిచితేజోవిభవము। మేలుగనిడునంచుబల్కెమేరుగిరీశా॥

—గోమేధికభస్మగుణము.—

క॥ గోమేధికభస్మంబును। సామాన్యముగాభుజింపసతతమేహం। బామాతిసారబుజములు। భీమంబైద్రుంచునని యెభేషజుడీశా॥

—వైడూర్యభస్మగుణము.—

క॥ వైడూర్యభూతిగొనినను। వాడిజ్వరమేహపైత్యవాతములవె

సీ॥ తాడనము వర్తిసౌఖ్యము। గూడగనలరించుననియె గోపతివాహ॥

సువర్ణభస్మగుణము.

ఉ॥ శుద్ధసువర్ణభస్మమతిసొంపుగ సేవనొనర్చినన్ రుజా। బద్ధమొనర్చి మేహయుతపాండుజలోదరగుల్మశూలలన్। సిద్ధముగానణంచియతిశీఘ్రమువారితవీర్యమున్మహా। బుద్ధిచిరాయువిచ్చు నఘపుంజ మణంచుననెన్ సదాశివా॥

రజితభస్మగుణము.

చ॥ వదలక వెండిభస్మమును పానవిశేషముతో భుజించినన్। మదయుతవాతపైత్యజ్వరమానితగుల్మమహోదరంబులన్। గుదియగజేసితేజమొనగూర్చిచిరాయువువీర్యవృద్ధియున్। ముదమునొసంగు మర్త్యులకునూలమనెన్ సురవైద్యుడీశ్వరా॥

తామ్రభస్మగుణము.

ఉ॥ నిర్మలతామ్రభస్మమిలనేర్పుగ సేవనొనర్ప శ్వాసలన్। చర్మగతాష్టకుష్ఠులును చర్దిప్రమేహజ్వరాతిశూలరు। గ్మర్మములెల్లబాపితనుకాంతిచిరాయువుదీర్ఘవృష్టియున్। నిర్మలబుద్ధినిచ్చుననినిర్జరవైద్యుడు దెల్పెనీశ్వరా॥

వంగభస్మగుణము.

వాసిగవంగభస్మమును పానయుతంబుగ సేవయున్ సదా। జేసిన మేహపైత్యములజీర్ణకఫంబులబాపిశూలలన్। డాసిమధుప్రమేహములతావాదవించిసువీర్యవృద్ధియున్। వాసిగమర్త్యకోటినదివర్ధిలజేయుననెన్ సతీశ్వరా॥

నాగభస్మగుణము.

క॥ వరనాగభస్మమురుదుగ। సురకుసుమముతోను సేవనూటిమొనర్పం। బరిణామశూలలణచియు। సురుచిరచిరతేజమొసగుసోమకిరీటా॥

కాంతభస్మగుణము.

ఉ॥ కాంతముసేవజేసినను కామిలపాండుప్రమేహకృచ్ఛ్రములన్। వాం

తికఫ త్రిదోషమునివారణ జేసిక్షయాదిశూలలన్ । శాంతియొనర్చిపుష్టిఘనశౌ
ర్యమవారితవీర్యవృద్ధివి । భ్రాంతిగనిచ్చుకాంతులనుభాతివహించునగేంద్ర
జాప్రియా॥

——లోహభస్మగుణము.——

సదమలలోహభస్మమతిసౌరభమొప్పకటిత్రయంబుతో । వదలక
చిన్నమెత్తుగొనవారగణాదిప్రమేహపాండువుల్ । నుదరమహోదరక్షయల
నున్నతకాసలద్రుంచివేట్క-చే । కుదురుగకాంతినిచ్చునని కుంభజుతోనెరిగిం
చెశంకరా॥

——అయసభస్మగుణము.——

ఉ॥ అయసభస్మమిశ్రకణమాజ్యయుతంబుగ సేవజేసినన్ । కాయస
ముద్భవక్రిములగాంభరజేసిదశార్శపాండువుల్ । ప్రాయమణంచిశోభలను
బారగదోలిమనుష్యకోటికిన్ । ఛాయయొసంగివెల్గునని చయ్యనబల్కె-శశాం
కశేఖరా॥

——వర్తలోహగుణమనగాసత్తుగుణము.——

గీ॥ వర్తలోహమునను పానవస్తువులతో । భక్షణముసేయరుజముల
బలమణంచి । యాయురారోగ్యకరవీర్యమతులితముగ । నొసగునని బల్కె-
సురవైద్యుడురగభూప॥

——అభ్రికభస్మగుణము.——

చ॥ గురుతుగనభ్రికంబుననుకూలవిడెంబుతో సేవజేసినన్ । గరిమ
నువాతపైత్యకఫకాసమహాగ్రహణిప్రమేహముల్ । వరుసగద్రుంచిదీపనమ
వారితవీర్యమొసంగినేర్పుచే । ధరనమృతంబుతుల్యమనతద్దయునొప్పననేన్
నదీధరా॥

——వరివంటకగుణము.——

గీ॥ వాతపైత్యాదిరోగనివారణంబు । దేహకాంతియుసత్వముత్సా

హాపథము । వీర్యవృద్ధియునధికవివేకగుణము । లిచ్చువరివంటకంబులనేఁ దరమె॥

కొఱ్ఱవంటకగుణము.

క॥ జ్వరవాతశ్లేష్మంబులు । హరియించును నుష్ణకారి అతిపైత్యం బుల్ । పురుషత్వముక్షోంచెంబగు । ధరశక్తియులేదుకొఱ్ఱవంటకమునకున్॥

జొన్నవంటకగుణము.

క॥ చలువయుపైత్యహారంబును । బలువగుగుల్మంబుకాస పాండు క్షయలుక్ । గలరోగికివైరంబగు । యిలపైజొన్నాగరముకునివిలక్షణముల్॥

వరగవంటకగుణము.

గీ॥ వరగవంటకంబు వాతపైత్యముజేయు । శక్తిహీనమగుసుజఠర మధిక।మఖిలరోగములకునాస్పదంబవుచాల। వృష్యకారికాంతివిరహితంబు॥

ఆరికెఅన్నగుణము.

గీ॥ అధికవాతముజేయు సర్వాంగములకు । ఉదరరోగంబుకాసా దులుద్భవించు । జ్వరములొదవును తనువునబాలకాంతి । బొందుభువిలోన యారికబోనమనఘ॥

చామవంటకగుణము.

గీ॥ చామవంటకమునసంధిల్లుపైత్యంబు। వాతకారిశ్లేష్మవర్ధనంబు। అగ్నిమాంద్యమొదవున ణచుగుల్మంబులు । కృమిహరంబుశక్తికీర్తివర్య॥

సజ్జవంటకగుణము.

గీ॥ సజ్జవంటకమున సకలరోగంబులు । బుట్టుతామసంబుభూమిజ నుల । కగ్నిమాంద్యమొదవునధికపీడలజేయు । శీతకారియధికభీతకారి॥

వరిపిండీగుణము.

క॥ వరిపిండిశిరోగంబులు। హరియించునువృష్యకరములతిసత్త్వాంతి। స్ఫురణదనర్చునుశైత్యం । బరుదుగవృష్టియునుపుష్టినమరగజేయుక్॥

గోధుమపిండిగుణము.

గీ॥ వినుముగోధుమపిష్టంబువృష్యకరము। శ్లేష్మమొదవునువాతముల్ జెరచుదేహ। ములకునెల్లగురుత్వంబుబలహితంబు। మిగులదేహంబురోగముల్ మెసలవనఘ॥

మినపపిండిగుణము.

గీ॥ నడుమునొప్పికీళ్లుదాడరినశూలలు। వాతపైత్యరోగవారణంబు। రుచికరంబుశ్లేష్మరోగకారణమది। మెసగబద్ధకారిమినపపిండి॥

చోడిపిండిగుణము.

క॥ మలహారము రోగశాంతియు। బలుజఠరదీపనము జేయును బలుశక్తి యొసగున్। చలువుగక్రిమి నాశనమగు। జెలువలరగ చోడిపిండిసింహాద్రివరా॥

సముదాయపునేతిగుణము.

గీ॥ జ్వరములనున్మాదంబులు। హరియించును శూలలణచునపవీర్యంబుల్। స్ఫురణము తేజముబలమును। నెరవైనను బుద్ధిగలుగు నేతిసుధాలోన్॥

(❀)ఆవునేతిగుణము(❀)

క॥ రాజులకును బాలురకును। తేజము గావించుదృష్టి దేదీప్యముగన్। భోజనసౌఖ్యమురుచియగు। వాజములకు పథ్యాన్నములగోఘృతము సన్॥

గొఱ్ఱెనేతిగుణము.

గీ॥ గొఱ్ఱెనేతిగుణముగూర్చువాతంబును। శూలలొదవు శక్తిజాలగ్లాని। మేహమూత్రకృచ్ఛ్రదాహంబులణగును। మదముపుష్టికరముమంత్రివర్య॥

మేకనేతిగుణము.

క॥ ఏకరణి మేకనేతిను। వాతము పైత్యంబు శ్లేష్మవర్ధితలణగుచున్। ఖ్యాతిగవృష్యకరంబగు। శీతోష్ణజ్వరములణచు సింహాద్రివరా॥

——అప్పుడు కాచిన నేతిగుణము.——

క॥ అప్పుడు కాచిన నేతిను । జొప్పడు సత్కాంతి ముదిమిజోరగడు మేనన్ । ముప్పిరిగొను సత్యంబిది । నెప్పుడు చిరరోగమణచు నిలను గుణాఢ్యా॥

——వెన్న గుణము.——

గీ॥ అధికమగు వీర్యవృద్ధియు । బొదలును దేహంబు కాంతి బొందును లఘువై । వపలు నవనీతంబు । సదమలగావించు శక్తిరసోక్తి భువిన్॥

——తేనెగుణము.——

ఉ॥ తేనె నరుండు పుష్టియుతుడౌ గలుగు నెంచును శ్లేష్మము పిత్తపైత్యముల్ । మాననుదుష్టకుష్ఠవిషమ క్రిమి మేహము రాజయక్ష్మమున్ । మానుగ గొట్టి మేను కుసుమంచిత సౌఖ్యము జేయును దేహపుష్టి । పానము జేయ యోగ్యమను పానము ఔషధసేవకు తగున్॥

——నూనెగుణము.——

క॥ తిలతైలంబు నశూలలు । నలయించును కాంతిపుష్టి నలరగ జేయున్ । వలనుగ దాహము జేయును । తలపశిరోరోగ పొందు తులు హరించున్॥

——నూనె ఆముదముల సముదాయగుణము.——

గీ॥ ఇప్పనూనె వల్లనెల్లరోగంబులు । మానునాముదమున మారుతంబు । వేపనూనె సర్వవిషము హరించును । కానుగనూనె కుష్ఠు కాసలణచు॥

——ద్రాక్షఖర్జూరఫలద్వయగుణము.——

క॥ జ్వరవాతరక్తపైత్యము । హరియించును శ్వాస కాసల తిపీర్యము గున్ । గురుదాహమూత్రసారణి । విరియించును ద్రాక్షఫలము విమలవివేకా॥

క॥ మదమొదవు తృష్ణ దాహము । బొదలిన పైత్యంబు శ్లేష్మములు హరియించున్ । పదపడి హితవగు పుష్టిన్ । గలుగును ఖర్జూరఫలము ఘనమధురంబై॥

—దాడింబపండ్లగుణము.—

క॥ జ్వరవాతశ్లేష్మంబులు। హరియించును నాదిగాగనామయసమి
తిన్। పురుషత్వమొదవుపిత్తము। హరియించునుగ్రహణిరోగమణచుధరిత్రన్॥

—అరటిపండ్లగుణము.—

క॥ ఘనపాతశోఫకాసలు నొనరంగాబెరుచునగ్నినొగిమందమగున్।
వినువాతశ్లేష్మంబులు। అనటిఫలముచేతమూత్రమధికమునిచ్చున్॥

—కొబ్బరికాయగుణము.—

క॥మందాగ్నిబరిహారంబగు। బొందుగశ్లేష్మంబుచాలపుష్టికరంబున్।
మందంబునుష్ణవీర్యము। పొందుగటెంకాయగుణము భూరిగుణాఢ్యా॥

—మాదీఫలగుణము.—

గీ॥ శ్వాసకాసగుల్మక్షయనాశనంబగు। పైత్యరోగములెల్లబరిహరిం
చు।చలియునొదవుమిగులసౌఖ్యంబుమందాగ్ని। మాదిఫలముంగుణముసుంత్రి
వర్య॥

—(*) మామిడిసముదాయగుణము. (*)—

క॥ వడపిందెసకలరోగము । లుడుచున్ పైత్యంబుపులుసుబొదలిన
కాయల్। కడుమూష్ణగుణముశ్లేష్మము। వడిమామిడిఫలము జేయువాతహ
రంబుల్॥

* నేరేడుపండ్లగుణము. *

క॥ హితకరముజేయువాతము।లతిశయముగమేహమణచునతిమధు
రంబై। మతిగల్గువిషహరంబును। క్షితిలోనేరేడుపండ్లుసింహాద్రివరా॥

* మేడిపండ్లగుణము. *

క॥ వినుపైత్యశ్లేష్మంబుల।కనుకూలమువాతహరముకడరుచ్యకరం
బొనరించుజాడ్యమెప్పుడు।తనువునకున్ మేడిపండ్లుతగునీగుణముల్॥

* వెలగపండ్లగుణము.—

క॥ చెలువగు రుచికరమైనది। వెలయంగా పైత్యమేహవితతుల నణంచున్।
ఖలు గ్రహణుల నణచు కాంతియు। గలుగంగా జేయు వెలగకాయగుణంబుల॥

* తాటిపండుగుణము.*

క॥ వాతశ్లేష్మగురుత్వము। బూనగ రుచికరము శైత్యమూష్ణము సద్యో। జాతమగు పైత్యమాత్రము।నాతతముగ తాటిపండుకలరు గుణంబుల్॥

* బలుసుపండ్లగుణము.*

క॥ అతిబద్ధకారిమధురము। ధృతియు కషాయంబు రుచియు తగుపైత్యంబుల్। హితకారి వాతహరమగు। క్షితిలోపల బలుసుపండ్లు జెలగుగుణంబుల్॥

గుమ్మడికాయగుణము.

గీ॥ పుష్టికరముగురుత్వంబు పుంస్త్వవృద్ధి। శీతపైత్యంబు జేయును వాతజితము। తృష్ణదాహంబు రసదోషము హరంబు। గరళనాశంబు గుమ్మడికాయగుణము॥

ఆనపకాయగుణము.

క॥ గ్రహణులు పైత్యములణచును। విహితశ్లేష్మంబు వాతవితతుల మించున్। మలబద్ధకారి మధురము। సహజముగ దయ్యానపకాయ సర్వజ్ఞనిధీ।

లేతదోసకాయగుణము.

గీ॥ లేతదోసకాయ ప్రీతివృష్యకరంబు। తృష్ణలణచు చలువ తెల్లముగను। ముదరకాయ శ్లేష్మమొదవును ఫలమున్న శ్లేష్మమాత్రకారి సిద్ధముగను॥

పొట్లకాయగుణము.

క॥ కాసశ్వాసలు కృమిగతి। వాసిగ జ్వరదాహపైత్యవాతముల నణచున్। దోసప్రసన్నులు మానును। భాసురముగ పొట్లకాయ పండితవర్యా॥

==బీరకాయగుణము.==

క॥ దీపనమురుచికరంబును । నేపునపురుషత్వమొదవుహీనజ్వరసం।
తాపములమాన్పుమధురము। దీపింపగబీరకాయతెల్లంబనఘా॥

==కాకరకాయగుణము.==

క॥ హితతిక్తకారిపైత్యము। అతిశయముగవాతరోగమణచుంగ్రిముల౯। హతముగజేయునువీర్యము। క్షితికాకరకాయవేడిజడముగజేయు౯॥

==తెల్లవంకాయగుణము.==

గీ॥ తెల్లవంకాయశ్లేష్మంబువాతహరము । గలుగునతివృష్యకరము నుగలుగజేయు । ముదరవంకాయతీటయునదియుగల్గు । పండువరుగునవాతంబుపండితేంద్రా॥

==తెల్లములగకాయగుణము.==

గీ॥ తెల్లములగకాయవాతజ్వరంబులు। నేత్రరోగములనునిగ్రహించు।
పైత్యకరముజేయుపండుకాయలుశ్లేష్మ । కరముముదరపైత్యకారియనఘ॥

——మునగకాయగుణము.——

గీ॥వాతకుష్ఠపాండుజాతరోగంబులు। నాశమొందుదీపనంబుజేయు।తలపరోగములకుతెగ పథ్యకరమగు । కటువురుచియుమునగకాయగుణము॥

==పుచ్చకాయగుణము.==

గీ॥ కుష్ఠునేత్రరోగగుణములుహరియించు। మూర్ఛమేహజాతములు నశించు। శీతకారిరుచియుప్రీతియొదవరును। పుచ్చకాయగుణముపుణ్యచరిత॥

==ఆకాకరకాయగుణము.==

క॥ జ్వరపైత్యశ్లేష్మంబులు ।హరియించునుశ్లేష్మకాసలతిగుల్మాదుల్।
హరియులమవృష్యకరమగు। ధరనాగాకరగుణంబుధర్మనిధిజ్ఞా॥

—బోడతరముగుణము.—

క॥ కటుతిక్తముష్ణమొదవును । పటుతరగుల్మోదరంబుపాషాణహ
రం । కఫవాతశూలశ్లేష్మము । తటుకునహరియించుబోడతరముధరిత్రిన్॥

—బలుసుకూరగుణము.—

క॥ చ..వగు..తిక్తగుణంబగు । వెలయగురుత్వంబుజేయువింశతిమేహం।
బులుప్రమాణివ్యాసుబుడుగుకుచు । కొలదిగరుచికరముబలుసకూరధరిత్రిన్॥

—పచ్చపెసరపప్పుగుణము.—

క॥ జ్వరశూలపైత్యకాసలు । హరియించునువాతశమనమగుపైత్యం
బుల్ । నిరతముదీపనకరమగు । పరికింపగపచ్చపెసరపప్పునసఘూ॥

—కందిపప్పుగుణము.—

క॥ మందాగ్నిబాధనుదెప్పడు । అందముగావాతపైత్యమస్త్రక్రిమ
లున్ । జెందవురుచియగుదీపన । మొందుందగకందిపప్పునద్విదలంపన్॥

—శనగపప్పుగుణము.—

క॥ వాతపైత్యగురుత్వము । ఖ్యాతిగశుభమెసగుశ్లేష్మపాండువు
ణచున్ । ప్రీతియునింద్రియ బలమును । భూతలమున శనగపప్పునూ
గుణాఢ్యా॥

—అనపపప్పుగుణము.—

గీ॥ అనపపప్పువాతమగుశోఫకాసలు । మహాతశూలలోదవుమా
ద్యకారి । బురుషజాడ్యమబ్బు బుద్ధిహీనంబగు । గర్భశూలలొదవుకాం
జేరుచు॥

—జీడిపండ్లగుణము.—

క॥ పుష్టియుమందమణంచును । యుష్ణముగానుండుపైత్యపలరో
బుల్ । నష్టముజేయునుశుక్లమువిశ్వోదరజీడిపండ్లనిశదగుణంబుల్॥

—తుమ్మి పండ్లగుణము.—

క॥ ఇరవుగ వాతము పైత్యము । లరయంగా శ్లేష్మహరము హాత దౌర్బల్యమున్। సరగున పుష్టియు చలువను । ధరలోపల తుమ్మి పండ్లంత గుని గుణముల్॥

(*) చింతపండుగుణము.(*)

క॥ ఇది సర్వరోగచయములు । మదమణచు త్రిదోషములను మాన్పు సుమూర్ఛల్ । గదిలించు జ్వరములనిశము । నధికముదు చిచ్చింత పండుకవని గుణాఢ్యా॥

(*) వెల్లుల్లిగుణము.(*)

క॥ ఇలగల్గు శూలలు గుల్మం । బులు మందాగ్నియును వాతములు శ్లేష్మశ్వా । సలు నర్మక్రిముహారంబగు । విలసితముగ పిత్తకారి వెల్లుల్లి హరా॥

(*) నీరుల్లిగుణము(*)

క॥ నీరుల్లిగడ్డ వాచవి । సారంబగు రక్తపైత్యకార్ణములణచున్ । బేరుబలంబు గురుత్వము । నారూఢిగ వీర్యవృద్ధియగు వేడిమియున్॥

==ముల్లంగిగడ్డగుణము.==

క॥ ముల్లంగిగడ్డగుణోష్ణము । బల్లిదము గుజీర్ణకారి బహువాతహరంబెల్లి । గొలుపైత్యగుల్మము। ముల్లంబగు శూలలెల్ల మునిహరియించున్॥

==అల్లముగుణము.==

క॥ వాతశ్లేష్మశ్వాసలు ధాతజ్వర క్రిమి నగుల్మపూరిత శూలల్ । భూతలమునందు నల్లము । చేతను శోఫలును పైత్యజాతులు మానున్॥

==సముదాయపుపాలగుణము.==

క॥ శూలలు వాతము పైత్యము । లోలిన ముఖరోగచయములోగి శ్లేష్మంబుల్ । చాలహరియించు లఘువగు । పాలును శుక్లంబువృద్ధి పండితవర్యా॥

—ఆవుపాలగుణము.—

గీ॥ ఆవుపాలవల్లనధికబుద్ధిఘటించు। లఘువువీర్యకరములలరఁజేయు। ముక్తిమొదవురోగములుశాంతిఁబొందును। సౌఖ్యమొదవుభువినసార్వభౌమ॥

—మేకపాలగుణము.—

క॥ ముదిమియురోగచయంబుల। నదవించునుసుష్ణకారియతిశుక్లంబున్। అధికముగుకాంతినిచ్చును। సదయుడవినుమేకపాలుసౌజన్యనిధీ॥

—గేదెపాలగుణము.—

గీ॥ బఱ్ఱెపాలశక్తిసబలవీర్యకరంబు। శ్లేష్మనాశనంబుభీష్మమదము। బఱ్ఱెపాలవల్లగూర్చురోగంబులు। గల్గుశక్తివృష్యకారియనఘ॥

—నీళ్ల గుణము.—

గీ॥ ఉప్పినీళ్లదాహముడుగదుపైత్యంబు। మేహమెందవుకాంతిమిగులఁజెడును। చెట్లపట్టునీళ్లుచల్లువూటగుజాలు। త్రాగవలదుసకలరోగచయము॥

—కలకనీటిగుణము.—

క॥ కలకజలంబుననుదరము। నెలకొనుకాకయును తీటనిద్రయుమబ్బున్। కలలోనుపొందుత్రుయును। వలదుసుమీత్రావశక్తివైవర్ణ్యముగున్॥

వస్తుగుణప్రకరణముసమాప్తము.

భిషక్సారాంగము
వైద్యగ్రంథము
సమాప్తము.

కఠినపదములకు అర్థములు.

అశ్రుబాష్పములు=కన్నీళ్లు
అహి=సర్పము
అర్చి=అగ్నము
ఇందీవరము=నల్లకలువ
కట్ఫలము=కాయఫలము
కఫరి=పాలతుత్థము
కరి=ఏనుగు
కండూతి=దురద
కాకోదరము=సర్పము
కాంచనము=బంగారు
కాస=దగ్గు
కాయము=శరీరము
కాంస్యపాత్ర=కంచుగిన్నె
క్వాథము=కషాయము
కుక్కుటము=కోడి
కౌదమసింహము=సింహపుపిల్ల
కృష్ణకాంచనము=నల్లఉమ్మెత్త
గవిదుగ్ధము=ఆవుపాలు
గాంగేయము=బంగారు
ఘుటికలు=మాత్రలు
చణకమాత్రము=సెనగగింజ ప్రమాణము
చరణాయుధము=కోడి
చర్ది=వమనము
ఛాగము=మేక
చాతుర్జాతకములు=ఏలకులు, దాల్చినచెక్క, ఆకుపత్రికము, నాగకేసరములు

జలూకము=జలగ
టంకణము=వెలిగారము
డోలిక=ఉయ్యాల
తపనాంశము=ఎండ
తాడనము=కొట్టుట
తార=వెండి
తార్క్ష్యఘూతము=మూకుడు
త్రికటుకములు=శొంఠిపిప్పలిమిరియా
త్రిఫలములు=కరకతాడిఉసిరికలు
దరదము=ఇంగిలీకము
దంతి=ఏనుగు
ధరణప్రమాణము=నాలుగుమినపగింజలయెత్తు
ధాత్రి=ఉసిరిక
దీపనము=జఠరదీప్తి
ధూర్తబీజములు=ఉమ్మెత్తవిత్తులు
నయనములు=నేత్రములు
నాగము=సీసము
నిర్గుండి=వావిలి
పగడభూతి=పగడపుభస్మము
పంచకోలములు=పిప్పలి, మోడి, చవ్యము, చిత్రమూలము, శొంఠి
ఫణి=సర్పము
పాదాంశము=నాలవభాగము
పారదము=పాదరసము
పిక=కోవెల
పిత్తము=చేదుకట్టు
బలి=గంధకము

బిడాలము=పిల్లి
భేకము=కప్ప
భృంగ=గుంటకలగర
మరీచి=మిరియాలు
మయూరము=నెమలి
మహిషము=దున్నపోతు
మారుతము=వాయువు
మారిచ=మిరియాలు
మాషము=మినపగింజ
మూర్ధ=శిరస్సు
యామత్రయము=మూడుజాములు
రక్త=ఎరుపు
రౌప్యము=వెండి
లావుకము=లకుముకిపిట్ట
లులాయ=కారుదున్న
వత్సనాభి=నాభి
వరాటము=పత్సగవ్వ
వరాహము=అడవిపంది
వహ్నిరసము=చిత్రమూలరసము
వంగము=తగరము
వింశతి=ఇరువది
శాల్మలి=బూరుగజిగట
శ్యామల=ఆకుపత్స
శ్వాస=వగర్పు
సర్షప=ఆవగింజ
స్వర్ణభస్మము=బంగారపు భస్మము
సికతాయంత్రము=వాలుకా యంత్రము
సూకరము=అడవిపంది
సూతము=పాదరసము
స్వేదము=చెమట
హరిద్రము=పసపు.